క్లుప్తంగా

బ్రిడ్జి నిర్మించాలని వినతి



హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నాగారం : మండల పరిధిలోని లక్ష్మాపురంలో చెరువు అలుగు వద్ద బ్రిడ్జి నిర్మాణంతోపాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో తడకమళ్ల నాగమల్లయ్య, వెంకటయ్య, ఎస్‌కే.యాకుబ్‌అలీ, జి.సుజాత, మధుసూదన్, కరుణాకర్, శ్రీనివాస్ ఉన్నారు.

స్థలాన్ని సేకరించాలని వినతి

తుంగతుర్తి: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన బంజారా భవన్ నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్, గిరిజన నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, లకావత్ మాన్‌సింగ్‌నాయక్, ఆంగోతు నరేష్‌నాయక్, లకావత్ యాకునాయక్, గుగులోత్ వీరోజీ నాయక్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

12న కంటి వైద్యశిబిరం

ఆత్మకూర్(ఎస్) : ఈ నెల 12న మండల కేంద్రంలోని పూర్వ విద్యార్థుల భవనంలో కంచి కామకోటి ట్రస్టు సహకారంతో శంకరా కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్టు గౌరవాధ్యక్షుడు కె.రంగారెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 9గం నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించే ఈ శిబిరానికి ప్రజలు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని సూచించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొప్పుల వేణారెడ్డి సోమవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కలిసి ఆయన సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. దామోదర్‌రెడ్డి ఆయనకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు, కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్‌కు సన్మానం



మార్కెట్ చైర్‌పర్సన్ చామంతిని సన్మానిస్తున్న జాజిరెడ్డిగూడెం నాయకులు

అర్వపల్లి : తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులైన చామంతినరేష్, డైరెక్టర్లు జలేందర్, సైదులును సోమవారం జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు, బైరబోయిన మహరాజు, జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, మాదగాని విక్రం, సైదుల కిరణ్, నిమ్మల కుమార్, బి. జలేందర్ ఉన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

తుంగతుర్తి: వేసవి కాలం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ లింగమూర్తి అన్నారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సోమవారం వెలుగుపల్లి, మొండికుంటతండా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ రవికుమార్, వైద్యసిబ్బంది విజయ్ కుమార్, గాజుల సోమన్న, ఆఫ్రిన్ పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణ అందరి బాధ్యత

ఆత్మకూర్(ఎస్) : డ్రగ్స్ నివారణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఎంపీఓ రాజేష్ అన్నారు. సోమవారం నెమ్మికల్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాతలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ నివారణకు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, కళాకారులు గంట భిక్షపతి, పల్లెల రాము, వేముల శ్రవణ్, కుందమల్ల నాగలక్ష్మి, వంటేపాక ప్రియాంక, మేడి ప్రియదర్శిని, మేడి ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.



కళాజాతాలో మాట్లాడుతున్న రాజేష్

మూడు నెలలైనా అందని బోనస్

- జాజిరెడ్డిగూడెం మండలంలో రూ.2కోట్ల వరకు బకాయిలు
- డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు



అర్వపల్లిలోని సన్నధాన్యం కొనుగోలు కేంద్రం(ఫైల్)

అర్వపల్లి : సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాకు రూ.500బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు వానాకాలం సీజన్‌నందు ఎక్కువగా సన్నధాన్యాన్ని పండించారు. రూ.500 బోనస్ కోసం రైతులు సన్నధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించారు. కానీ ధాన్యం విక్రయించి మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు బోనస్ రాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. బోనస్ డబ్బుల కోసం నిత్యం వ్యవసాయ, ఐకేపీ, పీఏసీఎస్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పెండింగ్‌లో ఉన్న బోనస్ డబ్బులు విడుదల కావాల్సి సంబంధిత అధికారులు చెబుతున్నారు.

కొంతమంది ఖాతాల్లోనే జమ..

జాజిరెడ్డిగూడెం మండలంలో సన్నధాన్యం విక్రయాలకు సంబంధించి రైతులకు సుమారు రూ. 2కోట్ల వరకు బోనస్ బకాయిలు రావాల్సి ఉంది. అర్వపల్లిలో ఐకేపీ, కొమ్మాలలో పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో గత వానాకాలం సీజన్‌నందు రెండు సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అర్వపల్లి ఐకేపీ ఆధ్వర్యంలో సుమారు 18వేల క్వింటాలు, కొమ్మాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో సుమారు 6,800 క్వింటాల ధాన్యాన్ని రైతులు విక్రయించారు. అయితే ఇందులో కొంత మంది రైతులకు మాత్రమే బోనస్ వారి ఖాతాలలో జమ అయింది. ఇంకా సుమారు రూ. 2కోట్ల వరకు రైతులకు బోనస్ డబ్బు రావాల్సి ఉంది. కాగా బోనస్‌కోసం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలో ఆందోళన కార్యక్రమాలను ఇటీవల ప్రారంభించారు. తమ ఆందోళనను ఉధృతం చేస్తామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇప్పటికైనా వెంటనే బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బోనస్ డబ్బులు అందించాలి



ప్రభుత్వం చెప్పిన విధంగా సన్నధాన్యాన్ని పండించి మూడు నెలల కిందట ఐకేపీలో విక్రయించాను. సుమారు 60క్వింటాలు అమ్మాను. కానీ ఇంతవరకు బోనస్ డబ్బులు పైసా రాలేదు. వెంటనే బోనస్ అందేలా చూడాలి.

– కొమారి నాగరాజు, రైతు, అర్వపల్లి

ఆందోళన ఉధృతం చేస్తాం

బోనస్ డబ్బుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు మొదలుపెట్టాం. వాటిని ఉధృతం చేస్తాం. నేను కూడా రైతునే. సన్నధాన్యాన్ని విక్రయించి మూడు నెలలు అయింది. ఇంత వరకు బోనస్ రాలేదు.

– వజ్జె శ్రీనివాస్, రైతు సంఘం నాయకుడు



విహారయాత్రలతో విజ్ఞానం పెంపొందుతుంది



హైదరాబాద్‌లో జూపార్కు వద్ద అల్లునూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

నూతనకల్: విహారయాత్రలతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని హెచ్‌ఎం ఉప్పు నాగయ్య అన్నారు. సోమవారం అల్లునూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులను గ్రామానికి చెందిన కాస నరేందర్ ఆర్థిక సహాయంతో హైదరాబాద్‌లోని జూపార్కు, సాలార్జంగ్ మ్యూజియంకు తీసుకెళ్లారు. హెచ్‌ఎం, దాత మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులను విహారయాత్రలకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అనంతరం దాత కాసా నరేందర్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాస్, రేణుక పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన పదో తరగతి ప్రశ్నపత్రాలు

తుంగతుర్తి : ఈ నెల 21 నుంచి జరుగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు సోమవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌కు చేరాయి. మండల కేంద్రంలోని తుంగతుర్తి జెడ్పీహెచ్‌ఎస్ బాలుర, మేరీ మదర్, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి బోయిని లింగయ్య తెలిపారు. అనంతరం టెస్ట్ సెట్–1 ప్రశ్నపత్రాలను పోలీస్‌స్టేషన్‌లోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌లు, డీఓలు, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రవన్నకు నివాళి

అర్వపల్లి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న వర్ధంతిని జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా రవన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ నాయకుడు పోలెబోయిన లింగయ్య, గ్రామ కార్యదర్శి వడకాల బయ్యన్న, పోలెబోయిన మధుకర్, రాములు, సురేష్, అవిలమ్మ, సునీత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

నూతనకల్ : రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిందని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. రైతులకు సన్నధాన్యానికి చెల్లించాల్సిన బోనస్‌ను వెంటనే చెల్లించాలని, ప్రతి రైతుకు రైతుభరోసా అందించి, రుణమాఫీని పూర్తి చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిల్ మెంబర్లు మద్ది సంజీవరెడ్డి, మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బొల్క కొమరయ్య, కొత్తపల్లి అనంతరెడ్డి, మారగాని ముత్తయ్య, దేవిరెడ్డి సత్తిరెడ్డి, అప్పల సత్తెయ్య, హేమా, వెంకటమల్లు పాల్గొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్‌ల ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. శ్రీరాంసాగర్ రెండో దశ ద్వారా నీటిని విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయాయని తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముప్పాని సుదర్శన్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, మున్నా అశోక్, జక్కుల రవి, మందడి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భానుపురి : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేటలోని పార్టీ కార్యాలయంలో పార్టీ త్రీ టౌన్ కమిటీ సభ్యుడు మందడి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సూర్యాపేట రూరల్, త్రీ టౌన్ ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11 నుంచి సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మేకనబోయిన శేఖర్, టౌన్ కార్యదర్శి చిట్లంకి యాదగిరి, మండల కమిటీ సభ్యులు పందిరి సత్యనారాయణ రెడ్డి, చెరుకు సత్యం పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గోరెంట్ల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై సర్వే నిర్వహించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి, మండల కార్యదర్శి పూలోజు సైదులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన

చివ్వెంల : ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, లక్ష్మీనారాయణ, రామచంద్రయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత అభినందనీయం



సూర్యాపేట టౌన్ : మాట్లాడుతున్న జగదీష్‌రెడ్డి



చివ్వెంల : కేజీబీవీలో..

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలకు బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోలి పద్మ, ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ

జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్‌లో గల వీరాంజనేయస్వామి ఆలయంలో 12 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వైదిక బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పంచాంగాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైదిక బ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మంత్రమూర్తి శంకరమూర్తి, శ్రీరామ కవచం నాగయ్య శాస్త్రి, పులి అచ్యుత రామశర్మ, ఎల్లంబట్ల కృష్ణమూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని కలిగి ఉండాలి

చివ్వెంల : ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. రూ.2.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ వేల్ఫేర్ ఏఈ ఓబులేష్, జీసీడీఓ పూలమ్మ, ఎస్‌ఓ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో కరువు

పెన్‌పహాడ్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కరువు తాండవిస్తోందని ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గూడెపుకుంట తండాలో ఎండిపోయిన బావులు, బోర్లను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, వెన్న సీతారాంరెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు, తూముల ఇంద్రసేనా రావు, నల్లపు శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

రెండవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



ఆత్మకూర్(ఎస్) : దీక్షలో కూర్చున్న నాయకులు



చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

ఆత్మకూర్(ఎస్) : ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయొద్దని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ములకలపల్లి రవి మాదిగ, గంట భిక్షపతి, పల్లెల రాము మాదిగ, లక్ష్మణ్ మాదిగ, మిర్యాల చిన్ని మాదిగ, పల్లెల రాములు మాదిగ, శ్రావణ్ మాదిగ, మహేష్ మాదిగ పాల్గొన్నారు.

చివ్వెంల : ఎస్సీ వర్గీకరణ చేపట్టాకే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్ర వీరస్వామ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక దీక్షలో పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ చేపట్టకుండానే గ్రూప్స్ నియామకాలు జరుపుతున్నారని, దీని వల్ల మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొంగల సతీష్, సునీల్, నాగరాజు, అమరారపు మురళి, వల్దాస్ వెంకన్న, బచ్చలి రమేష్, నగేష్, వీరయ్య, జాని, ఏర్పుల వెంకన్న, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే సేవలు మరువలేనివి



తుంగతుర్తిలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తుంగతుర్తిలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



జాజిరెడ్డిగూడెంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

తుంగతుర్తి : సంఘ సంస్కర్త సావిత్రిపూలే సేవలు మరువలేనివని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్ అన్నారు. సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మిట్టగడుపుల అనూక్, కొండ రాజు, మాచర్ల అనిల్, మల్లేష్, నాగరాజు, జనార్దన్, నాగయ్య, వేణు, శ్రీను పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దాం

బడుగు, బలహీన వర్గాలలో విద్యా వ్యాప్తికోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, నరేష్‌నాయక్, మాన్‌సింగ్, యాకునాయక్, శ్రీనివాస్, రమేష్, నాగమల్లు, మల్లేష్, సాయికిరణ్, వెంకటేష్, వెంకన్న, దాసు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

సూర్యాపేట : సావిత్రిబాయి పూలే బడుగు, బలహీన వర్గాలకు విద్యనందించి వారి అభ్యున్నతికి కృషి చేశారని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నర్సింహ అన్నారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణగౌడ్, దాసరి వెంకన్న యాదవ్, బత్తుల దశరథ, యలగందుల సుదర్శన్, పేరూరి రమణ, బైరు విజయకృష్ణ, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, కీర్తి వెంకటేశ్వర్లు, మిట్టకోల యుగంధర్, కోడి లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. గత ఫిబ్రవరి 28న సైన్స్ ఫెయిర్‌లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన పాఠశాలలోని విద్యార్థినిలకు గ్రామానికి చెందిన నర్సింగ లింగమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు నర్సింగ నరేష్, హరీష్‌లు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సైదులు, ఉపాధ్యాయులు జె.పురుషోత్తం, మల్లిక, రజిని, జ్ఞానేశ్వరి, ఎల్. సైదులు, దడిపల్లి వెంకట్, బండారి నవీన్, గీస నాగరాజు, కుంభం రమేష్, సన్ని పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



తిరుమలగిరి : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



నాగారం : ప్రాథమిక పాఠశాలలో..



పెన్‌పహాడ్ : పొట్లపహాడ్‌లో..



పెన్‌పహాడ్‌లోని ప్రాథమిక పాఠశాలలో..



చివ్వెంల : మంగళితండా పాఠశాలలో..



నూతనకల్ : తాళ్ల సింగారంలో..

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి



డైనింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్న రవీందర్‌రావు

తుంగతుర్తి : ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్ రావు అన్నారు. సోమవారం అన్నారం జెడ్పీహెచ్‌ఎస్‌లో అండెం వెంకటరెడ్డి–రజిత దంపతులు అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.14లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో రూ.8లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. ఎస్సీకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రూ.40వేల విలువగల ఆట వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, కత్తుల నరేష్, ఉప్పుల లింగయ్య, పూసపల్లి శ్రీనివాస్, శ్రీనివాసరావు, భిక్షం, ఉప్పలయ్య, రమేష్, రఫిక్, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



పనులకు శంకుస్థాపన చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్

నూతనకల్ : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం లింగంపల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాణాల మధుసూదన్‌రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఉప్పుల పాపయ్య, బంటు బద్రి, దేవరకొండ సాయి, మద్ది లింగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల ఏకసాయిలు, దేశపంగు ఎల్లయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్ బీరవోలు వాసుదేవరెడ్డి తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులు కావడంతో అతడిని సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో గ్రామశాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, బీరవోలు శ్రీధర్‌రెడ్డి, రత్నం సంతోష్, ఎమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కర్కాని నరేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

పథకాలపై అవగాహన

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ కోరారు. సోమవారం తిరుమలగిరి మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామంలో సాంస్కృతిక కళాకారుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సభ్యులు సైదులు, ఉదయ్, నాగరాజు, శంకర్, ఉపేందర్, వేణు, మంజుల పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు సన్మానం

తిరుమలగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అనంతారం మోడల్ స్కూల్‌లో, తొండ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్, తొండ పాఠశాల హెచ్‌ఎం మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

అర్వపల్లి : కోడూరు గ్రామానికి చెందిన గంట వెంకన్న వైద్య ఖర్చుల కోసం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ద్వారా మంజూరైన రూ.5లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీని సోమవారం వెంకన్న భార్య మౌనికకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుయ్యని బాబు, సామ రవీందర్‌రెడ్డి, నిద్ర సంపత్‌నాయుడు, బొర్ర వెంకన్న పాల్గొన్నారు.